# భూ వివాదంపై భేటీ

- డిప్యూటీ సీఎం భట్టి కీలక ఆదేశాలు
- విద్యార్థులపై కేసులు ఉపసంహారణ



**హైదరాబాద్, నవభూమి ప్రతినిధి, ఏప్రిల్ 7:** కొన్ని రోజులుగా హాట్ టాపిక్ అయిన హైదరాబాద్ కంచ గచ్చిబౌలి భూ వివాదంపై తెలంగాణ సచివాలయంలో కీలక సమావేశం జరిగింది. మంత్రుల కమిటీతో (యూనివర్శిటీ ఆఫ్ హైదరాబాద్) ఉపాధ్యాయ సంఘం, పౌర సమాజ ప్రతినిధులు భేటీ అయ్యారు. మంత్రుల కమిటీలో మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబు, మీనాక్షి నటరాజన్ , వంశీ చంద్ రెడ్డి ఉన్నారు. క్యాంపస్‌లో పోలీసుల ఉపసంహారణ, నిషేధాజ్ఞల తొలగింపు చేయాలని ఈ సందర్భంగా ప్రతినిధుల సంఘం డిమాండ్ చేశారు. నిరసనలకు సంబంధించి పెట్టిన కేసులు ఉపసంహరించాలని, కస్టడీలో ఉన్న విద్యార్థులను విడుదల చేయాలని పౌర సంఘాలు డిమాండ్ చేశాయి. 400 ఎకరాల్లో నష్టం అంచనా, జీవవైవిధ్య సర్వేకు అనుమతి కోరుతూ విజ్ఞప్తి చేశారు.

అయితే, సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం భూమిలో పోలీసుల బందోబస్తు కొనసాగుతుందని ఈ సందర్భంగా ప్రతినిధులకు మంత్రుల బృందం తెలిపింది. క్యాంపస్ నుంచి పోలీస్‌లను వెనక్కు తీసుకునే ప్రక్రియపై యూనివర్సిటీతో సంప్రదింపులు జరుపుతామని చెప్పారు. విద్యార్థుల కేసుల విషయం సానుభూతితో సమీక్షిస్తామని మంత్రులు బృందం హామీ ఇచ్చారు. అయితే, కోర్టు ఆదేశాల కారణంగా సర్వేకు అనుమతి ఇవ్వలేమని తేల్చి చెప్పారు. పరిస్థితులు అనుకూలిస్తే క్యాంపస్ సందర్శనకు సిద్ధమని మంత్రుల కమిటీ ప్రతినిధుల బృందానికి తెలియచేసింది. ఇలా ఉండగా, మీటింగ్ ముగిసిన వెంటనే తెలంగాణ సర్కారు కీలక ఆదేశాలు జారీ చేసింది. హెచ్సియు విద్యార్థులపై నమోదైన కేసులు ఉపసంహరణ చేయండని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సంబంధిత అధికారుల్ని ఆదేశించారు. సచివాలయంలో సమావేశం అనంతరం ఈ మేరకు కొన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నారు. విద్యార్థులపై కేసుల ఉపసంహారణకు వెంటనే చర్యలు తీసుకోవాలని, దీంతో పాటు జ్యుడిషియల్ రిమాండ్‌లో ఉన్న ఇద్దరు విద్యార్థులపై కేసుల వాపసుకు ఆదేశాలిచ్చారు. దీనికి సంబంధించి పోలీసులకు స్పష్టమైన మార్గనిర్దేశం చేయాలని న్యాయశాఖ అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు. హెచ్సియు టీచర్స్ అసోసియేషన్, సివిల్ సొసైటీ సభ్యులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఇలా ఉండగా, తమ డిమాండ్లు నెరవేర్చలేదన్న కారణంతో విద్యార్థుల భేటీకి దూరంగా ఉంది.

**యూనివర్సిటి నుంచి వచ్చేయండి.. వాళ్లకు భట్టి పిలుపు**

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో పోలీసు బలగాలను ఉపసంహరిచాలని, వన్యప్రాణుల సంరక్షణకు తగిన చర్యలు చేపట్టాలని హెచ్‌సీయూ వీసీ బీజేరావుకు తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సోమవారం లేఖ రాశారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ కంచె గచ్చిబౌలి సమస్యపై డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో జరిగిన సబ్ కమిటీ సమావేశంలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ఉపాధ్యాయ సంఘం ప్రతినిధులు ప్రొఫెసర్ సౌమ్య దేచమ్మ సీసీ, ప్రొఫెసర్ శ్రీపర్ణ దాస్, ప్రొఫెసర్ భంగ్య భూక్య, పౌర సంఘాల ప్రతినిధులు విస్సా కిరణ్‌కుమార్, ఎన్ఏపీఎం, వి.సంధ్య, డబ్ల్యూటీజేఏసీ కే. సజయ, డబ్ల్యూటీజేఏసీ, ఇమ్రాన్ సిద్ధిఖీ, సీడబ్ల్యూఎస్ ఇండియా తదితరులు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో మోహరించిన పోలీసు బలగాలను ఉపసంహరించుకోవాలని మంత్రుల బృందానికి వినతిపత్రం సమర్పించారు.

వారు చేసిన విజ్ఞప్తిని మంత్రుల సబ్ కమిటీ సానుకూలంగా స్పందించింది. సబ్ కమిటీ అధ్యక్షులు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు అధ్యాపకులు, రిజిస్టార్ గతంలో చేసిన విజ్ఞప్తిని క్రోడీకరిస్తూ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్‌కు లేఖ రాశారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ స్వయం ప్రతిపత్తి, బోధన, పరిశోధనలకు సురక్షితంగా ఉండాలని తెలంగాణ ప్రభుత్వానికి అచంచల విశ్వాసం ఉందని పునరు ద్ఘాటిస్తున్నామని అన్నారు. 2/04/2025న యూనివర్సిటీలో శాంతి భద్రతలు, విద్యార్థులు అధ్యాపకుల భద్రతకు క్యాంపస్‌లో పోలీసులను అందుబాటులో ఉంచాల్సిందిగా హెచ్‌సీయూ రిజిస్ట్రార్ కోరారు. ఆ మేరకు గతంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశాం. ఉపాధ్యాయ జేఏసీ, పౌర సంఘం సభ్యుల విజ్ఞప్తికి స్పందించి కంచ గచ్చిబౌలి లోని 400 ఎకరాలను మినహాయించి మెయిన్ క్యాంపస్ సమీపంలో పోలీస్ బందోబస్తు ఉపసంహరించుకోవాలని నిర్ణయించినట్లు ప్రభుత్వం పక్షాన మీకు తెలియజేస్తున్నామని తెలిపారు. సుప్రీంకోర్టు ఆదేశానికి అనుగుణంగా 400 ఎకరాలు ఉన్న కంచ గచ్చిబౌలిలో చెట్ల సంరక్షణ తప్ప ఏ ఇతర కార్యకలాపాలకు అనుమతించకూడదని చెప్పిందన్నారు. క్యాంపస్‌లో కార్యకలాపాలు శాంతియుతంగా జరిగేలా హెచ్‌సీయూ సొంత సెక్యూరిటీ ఏర్పాటు చేసుకొని తగిన చర్యలు తీసుకోవాలని లేఖలో డిప్యూటీ సీఎం ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కోరారు. హెచ్‌సీయూ నుంచి లికిత పూర్వకంగా హామీ వచ్చిన తర్వాత పోలీసులను ఉపసంహరిస్తామని తెలిపారు. ప్రభుత్వ0 హెచ్‌సీయూకి సంబంధించిన అంశంలో అందరితోనూ చర్చలకు ఎల్లవేళలా సిద్ధంగా ఉందని ప్రభుత్వ పక్షాన హెచ్‌సీయూ అధికారులు హామీ ఇవ్వాలని అన్నారు విద్య, నైపుణ్యం సామాజిక బాధ్యత సాధించడంలో యూనివర్సిటీకి రాష్ట్ర ప్రభుత్వం వెన్నుదన్నుగా నిలిచి పని చేయడానికి సదా సిద్ధంగా ఉందని డిప్యూటీ సీఎం ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క లేఖలో పేర్కొన్నారు

హెచ్‌సీయూ భూ వివాదంపై హైకోర్టులో విచారణ వాయిదా పడింది. ఈనెల 24వ తేదీకి వాయిదా వేసింది ధర్మాసనం. ఈ అంశం సుప్రీంకోర్టు పరిధిలో ఉందని డివిజన్ బెంచ్ పేర్కొంది. ఈ కేసులో కౌంటర్, రిపోర్ట్ ఈనెల 24లోగా సమర్పించాలని న్యాయస్థానం ఆదేశించింది. హెచ్‌సీయూ భూముల వివాదంపై సుప్రీం కోర్టు, హైకోర్టులో విచారణ జరుగుతోంది. ఈ క్రమంలో హైకోర్టులో హెచ్‌సీయూ భూములపై విచారణ జరుగగా.. పలు అంశాలను కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. సుప్రీం కోర్టులో కేసు విచారణ దశలో ఉన్నందున ఈనెల 24కు వాయిదా వేస్తూ తెలంగాణ హైకోర్టు నిర్ణయం తీసుకుంది

24 లోపు రాష్ట్ర ప్రభుత్వం, పోలీసులు కౌంటర్ దాఖలు చేయాలని న్యాయస్థానం ఆదేశించారు. అలాగే స్టేటస్ రిపోర్టు ఫైల్ చేసేలా ప్రభుత్వానికి ఆదేశాలు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం తరపున న్యాయవాది తన వాదనలు వినిపించారు. దీంతో ఫేక్ వీడియో, ఫారెస్ట్ తగులబెట్టిన వీడియోలపై ఇప్పటికే గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేశారు. వాటికి సంబంధించి ఇన్వెస్టిగేషన్ రిపోర్టుపై పోలీసులే కౌంటర్ దాఖలు చేస్తారని ప్రభుత్వం తరపు న్యాయవాది కోర్టు తెలిపడంతో.. తదుపరి విచారణ 24కు వాయిదా వేసింది హైకోర్టు.మరోవైపు కంచ గచ్చిబౌలి భూములపై ఏఐని ఉపయోగించి కొన్ని సోషల్ మీడియాలో సర్క్యులేట్ చేయడంపై గచ్చిబౌలి పోలీసులు కేసులు నమోదు చేశారు. అందులో భాగంగా బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్‌కు పోలీసులు నోటీసులు ఇచ్చారు. కంచ గచ్చిబౌలి భూముల్లో ఏఐ ఉపయోగించి సోషల్ మీడియాలో పోస్ట్ చేసినందుకు క్రిశాంక్‌కు పోలీసులు నోటీసులు అందజేశారు. ఈనెల 9 , 10 , 11 న గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌కు విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొన్నారు పోలీసులు. కంచ గచ్చిబౌలి భూముల్లో ఏఐని ఉపయోగించి సోషల్ మీడియాలో పోస్టు చేసినందున కొన్ని ఆధారాలతో పోలీసులు ప్రస్తుతం కేసు నమోదు చేసి విచారణను కొనసాగిస్తున్నారు.




# నవభూమి

తెలంగాణ అనుబంధం

08 ఏప్రిల్,2025 మంగళవారం పేజీలు:3

www.epaper.navabhoomi.in




# తెలంగాణ రాష్ట్రంలో కాషాయ జెండా ఎగరేయాలి

- తెలంగాణ రాష్ట్ర సంఘటన మంత్రి చంద్రశేఖర్ జీ
- పార్టీ ఎదుగుదలకు క్షేత్రస్థాయిలో సమీక్షలు
- బిజెపి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి
- ప్రజా సమస్యలే ఎజెండాగా ముందుకు సాగాలి
- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రవికుమార్ యాదవ్
- మేయర్ పీఠాన్ని కైవసం చేసుకోవడమే లక్ష్యం
- గచ్చిబౌలి కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి



**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, ఏప్రిల్ 7:** భారత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి శత జయంతి ఉత్సవాలలో భాగంగా గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నానక్రాంగూడలో భారతీయ జనతా పార్టీ జెండా ఆవిష్కరణ గావించారు. అనంతరం బూత్ కమిటీ సమావేశంలో బిజెపి తెలంగాణ రాష్ట్ర సంఘటన మంత్రి చంద్రశేఖర్ జీ, రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షుడు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్, గచ్చిబౌలి కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి, నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు బసవ లక్ష్మీనరసయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అటల్ బిహారీ వాజ్ పేయి శత జయంతి ఉత్సవాలు జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. ప్రతి కార్యకర్త 14వ తేదీలోపు వారి ఇంటిపై బీజేపీ జెండా ఆవిష్కరించాలని కోరారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ నుండి తెలంగాణ ప్రజలకు విముక్తి కలిగించి, కాషాయ జెండా ఎగరవేయాలన్నారు. అతి తక్కువ సమయంలో తీవ్ర వ్యతిరేకత మూట గట్టుకున్న చరిత్ర ఒక్క కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. బూత్ స్థాయి నాయకులు బూత్ పరిధిలోని ప్రతి ఒక్కరికీ రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపుతూ వివరించాలని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాలైన ఆయుష్మాన్ భారత్, గరీబ్ కళ్యాణ్, కిసాన్ సమ్మాన్ నిధి, ముద్ర యోజన, అటల్ పెన్షన్ యోజన, అగ్నిపథ్ లాంటి వాటిని ప్రజలకు వివరించి, అవగాహన కల్పించి అందరూ వినియోగించుకునేలా చూడాలని సూచించారు. రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికలలో శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని పదికి పది డివిజన్లను గెలవాలన్నారు. భారతీయ జనతా పార్టీ విజయపథంలో నడుస్తుందన్నా కేవలం బూత్ స్థాయి కార్యకర్తల వలన మాత్రమే అని, ప్రతి కార్యకర్త ఒక యోధుడని కొనియాడారు. ప్రజలు డబుల్ ఇంజన్ సర్కార్ కోసం సిద్ధంగా ఉన్నారని, మనం ఇప్పటి నుండే ప్రజలతో మమేకమై వారికి అందుబాటులో ఉంటూ కష్టనష్టాలను తెలుసుకుంటూ అవసరమైన ప్రతి చోట సహాయ సహకారాలను అందిస్తూ సంసిద్ధంగా ఉండాలన్నారు. ఈ సమావేశంలో డివిజన్ అధ్యక్షుడు శివాసింగ్, కో కన్వీనర్ మణిభూషణ్, మహిళా మోర్చ నాయకురాలు వరలక్ష్మి, సీనియర్ నాయకులు మీన్ లాల్ సింగ్, స్వామి గౌడ్, నరేందర్ ముదిరాజ్, నరేందర్ గౌడ్, తిరుపతి, రాజు, శ్రీను, యాదగిరి, గోవింద్, శ్రీకాంత్ రెడ్డి, బబ్లూ సింగ్, గోపాల్, పాల్గొన్నారు



# అల్లుడే హంతకుడు

## అత్త అనుమానమే నిజమైంది

### హంతకుడుపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపించిన పోలీసులు



**పరిగి,ఏప్రిల్ 7 (నవభూమి)** అల్లుడే హంతకుడని ఆరోపించిన అత్త మాట నిజమైంది. ఆదివారం నాడు ఫిర్యాదురాలు అయినా బోయిని పద్మమ్మ తన భర్త చనిపోయిన విషయంలో దోమ పోలీస్ స్టేషన్ నందు దరఖాస్తు ఇవ్వగా విచారణలో నిజం తేలిందని సీఐ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.నేరస్తుడైన ఎడ్ల మల్లేష్ కు పెండ్లి అయి ఇద్దరు సంతానం వారు మోత్కూరు గ్రామంలో నివసిస్తుండేవారు. అతని మేస్త్రి పని చేస్తూ జీవనం సాగిస్తూ ఉండేవాడు.నేరస్థుని అతని భార్య దాంపత్య జీవితంలో చిన్న గొడవ పడి తన తల్లిదండ్రుల దగ్గరకు వెళ్ళగా వారు కొట్టి మందలించి తన భార్యను వెంబడి పంపారు.మరలా తిరిగి గొడవ పడగా వారిని తన మామ చనిపోయిన వ్యక్తి వెంబడి తీసుకెళ్లాడు. అక్కడ ఉండటం నేరాస్తునికి నచ్చుకపోవడంతో నేరస్థుడు తన మామ పై పగ పెంచుకొని అడ్డు తొలగిస్తేనే తన భార్య తనతో వస్తుందని ఉద్దేశంతో పథకం ప్రకారం రాత్రి సమయంలో మృతుడు తన పొలం దగ్గర గుడిసెలో పడుకోగా తన మామని తలపై ముఖంపై గొడ్డలితో నరికి చంపాడు.అనంతరం అట్టి గొడ్డలిని పొదలో పారవేశాడని పోలీసుల దర్యాప్తులో తేలడంతో అట్టి గొడ్డలిని స్వాధీనం చేసుకొని నేరస్తుని అరెస్టు చేసి రిమాండ్ కు పంపడం జరిగిందని పరిగి సీఐ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ నాగేందర్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత





**చేగుంట ఏప్రిల్ 8 నవభూమి-** మెదక్ జిల్లా చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందించడం జరిగింది దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి చొరవతో చెక్ పంపిణీలి కార్యక్రమం చేగుంట మండలం రెడ్డి పల్లి చిన్న శివనూర్ గ్రామంలో ఆధ్వర్యంలో లిబోండ్ల రంజీత్ (రేడ్డిపల్లి) 37500 కమ్మరి వెంకటేశం ( చిన్న శివనూర్) 28000 లి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ ను అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ %బాజ% సెల్ అధ్యక్షులు స్టాలిన్ నర్సింలు చేగుంట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మోహన్ నాయక్ యువ నాయకులు సంద్రుగు శ్రీకాంత్ దుబ్బాక అసెంబ్లీ యువజన ఉపాధ్యక్షులు బొల్ల ప్రశాంత్ రెడ్డిపల్లి గ్రామ అధ్యక్షులు చిన్నశేన్న నర్సింలు గ్రామ నాయకులు సత్యం, తిగుళ్ళ దామోదర్, తలారి జ్ఞానేశ్వర్, తలారి వెంకటేష్, మంద నర్సింలు, తిగుళ్ల కృష్ణ, గాండ్ల పవన్, పాల్గొన్నారు

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**రామకృష్ణాపూర్-నవభూమి-** నేడు విద్యుత్ సరఫరాలో ఉదయం 9 గం నుండి మధ్యాహ్నం 1గం వరకు అంతరాయం ఉండనున్నట్టు ఎడిఇ రాచకొండ వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.33 కెవి అందుగులపేట ఫీడరులో మరమ్మతుల కారణంగా మందమర్రి, క్యాతనపల్లి మున్సిపాలిటీ, అందుగులపేట, పులిమడుగు బొక్కలగుట్ట గ్రామపంచాయితీలలో విద్యుత్ అంతరాయం ఉంటుందని తెలిపారు.విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు

# పేద ప్రజల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం సన్న బియ్యం పంపిణీ

■ తహశిల్దార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు





**వీపనగండ్ల ఏప్రిల్ 8 నవభూమి-** వీపనగండ్ల మండల కల్వరాల గ్రామంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రారంభించిన తహశిల్దార్ వరలక్ష్మి,, కల్వరాల గ్రామంలో మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశాల మేరకు వీపనగండ్ల మండల తహశిల్దార్ వరలక్ష్మి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా చరిత్రలో ఎన్నడు లేని విధంగా ప్రజా ప్రభుత్వం ప్రజలకు సన్న బియ్యం అందించడం జరుగుతుందని వారు తెలిపారు. అలాగే కళ్యాయణ లక్ష్మి షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూలు జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నరసింహ, మండల అధ్యక్షులు డాక్టర్ గోదల బీరయ్య, ఎంపీటీసీల ఫోరం మాజీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఇంద్రకంటి వెంకటేష్, సింగిల్ విండో డైరెక్టర్లు జుర్రు నరసింహ,పెంటయ్య, మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు నారాయణరెడ్డి, సీనియర్ నాయకులు సుదర్శన్ రెడ్డి, వెంకట రాజయ్య, చక్ర వెంకటేష్, ఎండి అఖిల్, భాస్కర్, తిరుపతయ్య, రెవిన్యూ శాఖ అధికారులు, మండల,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితర్నులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించిన తహశిల్దార్ వరలక్ష్మి, మండల కాంగ్రెస్ నాయకులు

■ నిరుపేద కుటుంబాలకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేసిన, తహశిల్దార్, మండల కాంగ్రెస్ నాయకులు









**వీపనగండ్ల ఏప్రిల్ 8 నవభూమి-** వీపనగండ్ల మండల కేంద్రంలో రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశాల మేరకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించిన తహశిల్దార్ వరలక్ష్మి, మండల కాంగ్రెస్ నాయకులు, ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ,,, కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల ఆకలి తీర్చేందుకు సన్నబియ్యం పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టారు. అలాగే రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశాల మేరకు మండల కేంద్రంలో రేషన్ షాప్ ల ద్వారా సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించామన్నారు. అలాగే తహశిల్దార్ వరలక్ష్మి, ఆధ్వర్యంలో బొల్లారం, సంగినేనిపల్లి, వీపనగండ్ల, ఆయా గ్రామాల నిరుపేద కుటుంబాలకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా పర్యటక శాఖ అధికారి కల్వరాల నరసింహ,డిప్యూటీ తహశిల్దార్ కే.కృష్ణమూర్తి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డాక్టర్ గోదల బీరయ్య, మాజీ ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఇంద్రకంటి వెంకటేష్, గ్రామ పార్టీ అధ్యక్షుడు నక్క విష్ణు, డీలర్ల సంఘం అధ్యక్షుడు బసవరాజు, మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు నారాయణరెడ్డి, ఎత్తం కృష్ణయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, బాల్ రెడ్డి, వెంకట రాజయ్య, చక్ర వెంకటేష్, వెంకటస్వామి, మీసాల మోహన్, ఆదయ్య, మోహన్, మునికొండ గోపి, భరత్ కుమార్ రెడ్డి, పెంటయ్య, ఎండి అఖిల్, అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు పార్టీ కార్యకర్తలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక నేతగా రాష్ట్ర స్థాయికి ఎదిగిన గోపాలరావు

**జూలురుపాడు,ఏప్రిల్ 07 (నవభూమి ప్రతినిధి)** సి పి ఐ (ఎం ఎల్)పార్టీ మాస్ లైన్ అనుబంధ టి యు సి ఐ విభాగం తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి గా ఏదులాపురం గోపాలరావు ఎన్నికయ్యారు.ఆదివారం నారాయణపేట జిల్లా కేంద్రంలో జరిగిన రాష్ట్ర రెండవ మహాసభలలో ఈ మేరకు ప్రకటన విడుదల చేసినట్లు గోపాలరావు తెలిపారు.మండల పరిధిలోని జడలచింత గ్రామంలో జన్మించిన ఏదులాపురం ఉన్నత విద్యల ను అభ్యసించి వామ పక్ష భావజాలం వైపు ఆకర్షితులయ్యారు. పి డి ఎస్ యు విద్యార్థి ఉద్యమాలలో చురుకుగా పాల్గొన్నారు. పి ఓ ఎల్ యువజన సంఘం నాయకునిగా అనేక పోరాటాలలో పాలు పంచుకున్నారు.న్యాయ విద్యను అభ్యసించి కూడా ఆయన గత అనేక సంవత్సరాలుగా నాయకుని గా ప్రజా సంఘాలలో పని చేస్తూ ప్రజా సమస్యల పై అలుపెరుగని పోరాటం చేస్తున్నారు. కుటుంబ పరంగా ఎన్నో సమస్యలతో సతమత మౌతున్న ఆయన మాత్రం ప్రజా సేవకే మొదటి ప్రాధాన్యత ఇస్తారు.ఆర్థిక లేమితో కడుపు మాడుతున్నా పంటి బిగువుతో కార్మికుల కోసం కృషి చేస్తున్నారు. మండల,జిల్లా స్థాయిలో అనేక సమస్యలపై స్పందిస్తూ పేద ప్రజల గొంతుకై నినదిస్తున్నారు.ప్రజా సంఘం లో పూర్తి స్థాయి కార్యకర్తగా కొనసాగుతూ భద్రాద్రి జిల్లా కార్మిక నాయకునిగా ప్రజలకు అందుబాటులో ఉంటారు.

## పాఠశాలను తనిఖీ చేసిన విద్యాశాఖ మండల అధికారి నీరజ



**చేగుంట ఏప్రిల్ 8 నవభూమి-** చేగుంట మండలం సుభాష్ నగర్ ప్రాథమిక పాఠశాలను సోమవారం మండల విద్యాధికారి నీరజ ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాలలోని వివిధ రకాల రికార్డులను, వర్క్ షీట్లను, విద్యార్థుల బోధన స్థాయిలను పరిశీలించారు. విద్యార్థుల ప్రగతిని ఆన్లైన్లో వేయాల్సిందిగా ప్రధానోపాధ్యాయులకి సూచించారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి నిర్వాహకులకు తగిన సూచనలు చేశారు. ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, రమేష్ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన పరంజ్యోతి



**చేగుంట ఏప్రిల్ 8 నవభూమి -** చేగుంట మండల కేంద్రానికి చెందిన బక్క శంకర్ అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న ప్రముఖ సంఘ సేవకులు అయిత పరంజ్యోతి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి అంత్యక్రియల నిమిత్తం (5000)ఐదు వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కాలనీవాసులు పుర్ర ఆగం, ఎర్ర యాదగిరి, దశరథం, పొట్టి బాబు,ఎర్ర నాగులు, మైసయ్య, డప్పు చంద్రయ్య,దుర్గ, దశరథ, హమాలీ సంఘ సభ్యులు సోమ వెంకటి, ఎల్లం,సిద్ధిరాములు, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు

## పలు రైళ్లను నిలపాలని బిజెపి నాయకుల వినతి



**రామకృష్ణాపూర్- నవభూమి-** పట్టణంలోని స్థానిక రవీంద్రఖని రైల్వే స్టేషన్ లో పలు రైళ్లను నిలపాలని పట్టణ బిజెపి అధ్యక్షులు ఠాకూర్ ధన్ సింగ్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్ముల్ల పోశం ఆధ్వర్యంలో సోమవారం మంచిర్యాల కమర్షియల్ ఇన్స్పెక్టర్ కు వినతి అందజేశారు. బల్లర్షా-కాజీపేట్, అండమాన్ -చెన్నై, కాగజనగర్-తిరుపతి ఎక్స్ప్రెస్ రైళ్లను నిలపాలని కోరారు. అలాగే రైల్వే స్టేషన్ లో సీసీ కెమెరాల ఏర్పాటు చేయాలనీ వినతిలో కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ బిజెపి నాయకులు బంగారి వేణుగోపాల్, శెట్టి రమేష్ పాల్గొన్నారు

## శ్రీ కాంత్ ఆకాల మృతి పట్ల సిపిఎం సంతాపం

**గార్ల, నవభూమి, ఏప్రిల్ 7:** సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు, ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు యర్ర శ్రీ కాంత్ ఆకాల మృతికి సిపిఎం గార్ల మండల సోమవారం సంతాపం వ్యక్తం చేసింది. స్థానిక మంగపతిరావు భవనంలో ఏర్పాటుచేసిన శ్రీ కాంత్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పార్టీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కందునూరి శ్రీనివాస్ మాట్లాడుతూ పార్టీ పురోభివృద్ధితో పాటు ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటాలు సాగిస్తూ ప్రజల మనసుల్లో చిరస్మరణీయమైన స్థానం పొందారన్నారు. ఆయన పోరాట పటిమలను స్ఫూర్తితో నేడు పాలకులు అనుసరిస్తున్న ప్రజా సమస్యలపై పోరాటాలు సాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి అలవాల సత్యవతి, నాయకులు ఈశ్వర లింగం, నాగమణి, ఉపేందర్, ఎల్లయ్య, రామకృష్ణ, వీర భద్రం, మహేశ్వర రావు, పాల్గొన్నారు

# ఆరోగ్య పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

■ మండల వైద్యాధికారి డాక్టర్ రాజశేఖర్





**వీపనగండ్ల, ఏప్రిల్ 8 నవభూమి-** వీపనగండ్ల మండల కేంద్రంలోని సామాజిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవ సందర్భంగా మండల వైద్యాధికారి డాక్టర్ రాజశేఖర్ ఆధ్వర్యంలో ఆరోగ్య అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ,,, ఆరోగ్య పట్ల ప్రజలు పరిశుభ్రత పాటించాలని అప్పుడే ప్రజల ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా పలు వ్యాధులు గురించి అవగాహన కల్పించారు. అసంక్రమిక వ్యాధులు మానవ జీవితాలను మెల్లగా కానీ ఘాటుగా ప్రభావితం చేసే వ్యాధులు అని అన్నారు. ప్రజలు, ఆశ వర్కర్లు ముందు జాగ్రత్తగా ఈ సమస్యపై దృష్టి పెట్టడం మంచిదని సలహా ఇచ్చారు. గుండె సంబంధిత వ్యాధులు, క్యాన్సర్, ఊపిరితిత్తుల, మధుమేహం లాంటి వ్యాధులతో జాగ్రత్తగా ఉండాలని అన్నారు. ధూమపానం, మద్యపానం ఒంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని సలహా ఇచ్చారు. ప్రజలు ఆరోగ్యంగా ఉండడానికి యోగ, నడక అలవాటు చేసుకోవాలని తెలిపారు. ఏ విధమైన అనారోగ్య బారిన పడిన వెంటనే వైద్యుల సలహా తీసుకోవాలని అన్నారు.

## ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మహాసభల గోడ పోస్టరు ఆవిష్కరించిన ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి రామకృష్ణ




**వీపనగండ్ల, ఏప్రిల్ 8 నవభూమి-** ఏప్రిల్ 25 26 27వ తేదీలలో ఖమ్మం జిల్లాలో జరగనున్న ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర మహాసభల గోడపత్రికలను వీపనగండ్ల మండల కేంద్రంలో మహనీయుల కూడలి ఆవరణలో ఎస్ఎఫ్ఐ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ,,, తెలంగాణ రాష్ట్రంలో 10 లక్షల సభ్యత్వంతో అతిపెద్ద విద్యార్థి సంఘంగా ఎస్ఎఫ్ఐ ఘనత సాధించుకున్నదని అన్నారు. రాష్ట్రంలో నిత్యం విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని తెలంగాణలో పోరాడుతుంది ఎస్ఎఫ్ఐ మాత్రమే అన్నారు. విద్యారంగంలో కార్పొరేటీకరణ, ప్రైవేటీకరణ, కేంద్రీకరణ, వ్యాపారీకరణకు వ్యతిరేకంగా అనేక మిలిటెంట్ పోరాటాలను రాష్ట్ర వ్యాప్తంగా చేసిందని గుర్తు చేశారు. నూతన విద్యాసంస్కరణలు పేరుతో విద్యరంగంలో తీసుకు వస్తున్న విద్యా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ, విద్యార్థులందరిని ఐక్యం చేసి దేశవ్యాప్తంగా అనేక పోరాటాలు నడుపుతుందని అన్నారు. ప్రస్తుతం దేశాన్ని పాలిస్తున్న బిజెపి పాలకులు విద్యను అంగడి సరుకుగా మార్చారని అణగారిన, పేద వర్గాల విద్యార్థులకు విద్యను దూరం చేసేందుకు నూతన విద్యావిధానం పేరుతో విద్యలో సమూల మార్పులు అంటూ నూతన విద్యా విధానం 2020 తీసుకువస్తుందని విమర్శించారు. విదేశీ యూనివర్సిటీలను దేశ విద్యరంగంలోకి అనుమతిస్తూ కార్పొరేట్, ప్రైవేట్ సంస్థలను విద్యారంగంలోకి ఆహ్వానిస్తున్నారు అని ఇలాంటివి ప్రభుత్వ విద్యారంగానికి ప్రమాదకరమని అన్నారు. నూతనంగా అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగాన్ని మరింత సంక్షోభంలోకి నెట్టే విధానాలు అమలు చేస్తుందని రాష్ట్రంలో పెండింగ్ స్కాలర్షిప్స్, ఫీజురీయంబర్స్ విడుదల చేయాలని, సంక్షేమ, గురుకుల వసతిగృహాలకు మెస్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచాలని, స్వంత భవనాలు నిర్మించాలని పాఠశాలలకు మౌలిక సదుపాయాలు కల్పించి సమస్యలు పరిష్కారం చేయాలని అన్నారు. ఈనెల 25 26 27వ తేదీన ఖమ్మంలో జరిగే ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మహాసభలకు విద్యార్థులు భారీ సంఖ్యలో హాజరవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు అశోక్, సమీర్,అజయ్, కార్తీక్,జి.నవీన్, జె.నవీన్ పాల్గొన్నారు

## 10 జిపిఎ సాధించిన విద్యార్థులకు నగదు బహుమతి అందజేసిన ఉపాధ్యాయులు

**వీపనగండ్ల ఏప్రిల్ 8 నవభూమి-** వీపనగండ్ల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు 2023- 24 విద్యా సంవత్సరంలో సాంఘిక శాస్త్ర విభాగంలో 10 జీపీఏ సాధించినందుకు ఉపాధ్యాయులు నగదు బహుమతి అందించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ,,, సాంఘిక శాస్త్ర పాఠ్యాంశంలో బి. చరణ్ తేజ,ఏ.అఖిల, శివ, శ్రీకాంత్, అఖిల 2023 - 24 విద్యా సంవత్సరానికి గాను నగదు బహుమతి అందుకున్నారని తెలిపారు. శంకర్ ప్రేమ్ నాయుడు, కృష్ణా నాయక్, శ్రీనివాసరెడ్డి చెక్కులు విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాను ప్రకాష్, ఉపాధ్యాయులు మహేష్, శ్రీనివాసులు, హేమలత, మహిపాల్ రెడ్డి, శ్రీనివాసులు, సిఆర్పి వెంకటేష్ పాల్గొన్నారు.





